ఆర్డీవో కార్యాలయంలో ఎంపీపీ రాజేశ్వరిపై అవిశ్వాసపత్రాన్ని అందిస్తున్న ఎంపీటీసీలు

ఎంపీపీపై అవిశ్వాసాన్ని ప్రకటించిన ఎంపీటీసీలు

మొత్తం ఎంపీటీసీలు 9, పెద్దవంగర ఎంపీటీసీ రాజీనామా..

పెద్దవంగర, మార్చి 5 : పెద్దవంగర ఎంపీపీ ఈదురు రాజేశ్వరిపై ఎంపీటీసీలు అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గడ్డం సూరయ్యకు పత్రం అందజేశారు. మండలంలో మొ త్తం 9 మంది ఎంపీటీసీలుండగా ఇటీవల పెద్దవంగర ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశారు. ఉ న్న 8 మందిలో వడ్డెకొత్తపల్లి ఎంపీటీసీ సా యిని ఝాన్సీ బీజేపీలో కొనసాగుతున్నారు. అవుతాపురం, పోచంపల్లి, కొరిపెల్లి, గంట్లకుంట, బొమ్మకల్లు, చిన్నవంగర, చిట్యాల గ్రామాలకు చెందిన ఏడుగురు ఎంపీటీసీలు బీఆర్ఎస్‌లో ఉన్నారు. అవుతాపురం ఎంపీటీసీ బొమ్మరబోయిన కల్పనయాదవ్, పోచంపల్లి ఎంపీటీసీ బానోత్ విజయ, గంట్లకుంట ఎంపీటీసీ అనురాధ, కొరిపెల్లి ఎంపీటీసీ ఎర్ర సబిత, చిన్నవంగర ఎంపీటీసీ మెట్టు సౌజన్య, బొమ్మకల్లు ఎంపీటీసీ బానోత్ రవీందర్‌నాయక్ ఎంపీపీపై అవిశ్వాసాన్ని ప్రకటించారు. కాగా, అవిశ్వాసంపై వివరణ కోరగా ఎంపీపీపై అసంతృప్తితోనే అవిశ్వాసాన్ని ప్రకటించామని, ఎట్టి పరిస్థితుల్లో తాము పార్టీ మారే ప్రసక్తేలేదని తెలిపారు. మరికొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఇదిలా ఉంటే ఇటీవలే బొమ్మకల్లు గ్రామానికి చెందిన ఎంపీటీసీ బానోత్ రవీందర్‌నాయక్ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధి పనులకు నిధులను అందించాలని కోరారు. కొన్ని రోజులకే ఎంపీటీసీలు అవిశ్వాసాన్ని ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యువల్ చేసుకోవాలి

డోర్నకల్, మార్చి 5: పట్టణంలోని వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యువల్ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. 2023–2024 ట్రేడ్ లైసెన్స్ గడువు ఈ నెల 31తో ముగుస్తుందన్నారు. పట్టణ వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ రసీదు తీసుకొని వెళ్లి మీసేవ కేంద్రంలో ఆన్‌లైన్ చేసుకోవాలని, గడువు దాటితే 25% జరిమానా విధిస్తామన్నారు. ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. గతంలో ట్రేడ్ లైసెన్స్ తీసుకోనివారు కూడా ఇప్పుడు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టణ వ్యాపారులు సహకరించాలని కోరారు. హెల్త్ అసిస్టెంట్ అహ్మద్ పాల్గొన్నారు.

'ఎఫ్‌పీవో'ను సద్వినియోగం చేసుకోవాలి

దంతాలపల్లి, మార్చి 5: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్' (ఎఫ్‌పీవో) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పథకం నిర్వాహకుడు రాజేశ్ సింగ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఎఫ్‌పీవో పథకంలో 11 మంది రైతులు సంఘంగా ఏర్పడితే కేంద్ర ప్రభుత్వం ఎరువులు, పరికరాలు, వ్యవసాయ సంబంధిత వ్యాపారాలకు రూ.15 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అఖిల భారత కార్పొరేటర్ సాయిరెడ్డి, రాష్ట్ర చైర్మన్ జయపాల్‌రెడ్డి, ఏవో కుమార్‌యాదవ్, ఏఈవో సందీప్, కృష్ణారెడ్డి, గౌతమ్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతరను విజయవంతం చేయాలి

- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్
- బాధ్యతలు స్వీకరించిన జాతర పాలక మండలి

కల్యాణ మండపం వద్ద పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

కురవి, మార్చి 5 : ఈ నెల 7 నుంచి కురవి వీరభద్రస్వామి ఆలయంలో జరిగే కల్యాణ బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రూనాయక్ అన్నారు. కురవి మండల కేంద్రంలో కల్యాణం జరిగే మండప ప్రదేశాన్ని, కైలాస భవనం వంటి ప్రదేశాలను ఆయన పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, రాజేందర్, ఎర్ర నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ

కల్యాణ జాతరను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతర పాలక మండలి మంగళవారం బాధ్యతలు స్వీకరించింది. చైర్మన్‌గా కొర్ను రవీందర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులకు ఈవో సత్యనారాయణ బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఆలయంలో గాలివాన షెడ్ నిర్మాణ పనులను చైర్మన్ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా నాలుగు జంబో కూలర్లను ప్రారంభించారు.

క్రీడలతో మానసికోల్లాసం : డీఎస్పీ

నర్సింహులపేట: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున డీఎస్పీ సురేశ్

తొర్రూరు, మార్చి 5: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని తొర్రూరు డీఎస్పీ సురేశ్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా కమిటీ బ్యాడ్మింటన్ కోర్టులో సోమవారం రాత్రి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తొర్రూరు పిలుపు మేరకు స్నేహపూర్వక మ్యాచ్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రమశిక్షణతో ప్రతి రోజూ ప్రాక్టీస్ చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అధ్యక్షుడు మడిపెద్ది వెంకన్న, ప్రధాన కార్యదర్శి రవీందర్, స్పోర్ట్స్ ఇన్‌చార్జి జలకం శివకుమార్, క్రీడాకారులు కేదారి, నట్టే శేఖర్, సుధాకర్, అజయ్, స్వామి, సోమాచారి, శ్రీను, జయప్రకాశ్, మహేశ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నర్సింహులపేట: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను తొర్రూరు డీఎస్పీ సురేశ్ పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించారు. అనంతరం పోలీసుస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. మండలంలోని 26 పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో సీఐ సంజీవ్, ఎస్సై సతీశ్ ఉన్నారు.

తాగునీటి సమస్య తలెత్తవద్దు

తొర్రూరు, మార్చి5: వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా కార్యదర్శులు తగిన కార్యాచరణతో పనిచేయాలని ఎంపీడీవో సిలార్ సాహెబ్ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల కార్యదర్శులతో వివిధ సమస్యలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా మిషన్ భగీరథ నీటికి తోడు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. వేసవిలో ఉపాధి పనులు వేగవంతంగా సాగేలా చర్యలు తీసుకోవాలనారు. ఎంపీవో గౌస్, కార్యదర్శులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బాలిక మృతి

కురవి, మార్చి 5 : బైక్ ఢీ కొని తీవ్రగాయాలతో చికిత్స పొందుతూ బాలిక మృతి చెందినట్లు సీరోలు ఎస్సై విజయ్‌రాంకుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మహబూబాబాద్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన బత్తుల అవంతిక(11) కురవి మండలంలోని నల్లెల్ల గ్రామానికి బంధువుల ఇంటికి ఈనెల 3వ తేదీన వచ్చింది. కిరాణా దుకాణానికి వెళ్లొస్తుండగా బైక్ ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రైతులకు అవగాహన

మహబూబాబాద్ రూరల్, మార్చి 5 : మండలంలోని అన్ని రైతు వేదికల్లో వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక విధానాలపై రైతులతో సీఎం రేవంత్‌రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారని మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులు, ఎంపీడీవో, తహసీల్దార్, హార్టికల్చర్ ఆఫీసర్, నీటి పారుదల, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొనాలని ఏవో తెలిపారు.

ఇంటర్ పరీక్షల్లో 10 మంది డిబార్

గార్ల/ డోర్నకల్, మార్చి 5: మండల కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన ఇంటర్ పరీక్షలో ఆరుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు ప్రిన్సిపాల్ గోవిందరావు తెలిపారు. 147 మంది విదార్థులు పరీక్ష రాస్తుండగా స్టేట్ లైన్ స్క్వాడ్ బృందం తనిఖీ చేసిందని, పొలిటికల్ సైన్స్‌లో ఐదుగురు, మ్యాథ్స్‌లో ఒకరు మాస్ కాపీయింగ్ చేస్తుండగా పట్టుకొని డిబార్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా డోర్నకల్‌లోని సెంటర్‌లో పొలిటికల్ సైన్స్ పరీక్ష రాస్తున్న నలుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు తెలిపారు.

అర్హులందరికీ గ్యారెంటీలు అందించాలి

- తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

వీసీలో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, మార్చి 5 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అర్హులందరికీ వర్తింపజేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ప్రజాపాలన సేవా కేంద్రాలు, సాఫ్ట్‌వేర్‌లో వివరాల నమోదుపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రిజ్వి మాట్లాడుతూ.. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల కోసం డాక్యుమెంట్లను సేకరించాలన్నారు. ఎంపీడీవో, మున్సిపల్ వార్డు కార్యాలయాల్లో ప్రజాపాలన కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజాపాలన సాఫ్ట్‌వేర్ పనితీరుపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రజాపాలన సందర్భంగా క్షేత్రస్థాయిలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నంబర్, విద్యుత్ మీటరు నంబర్ వివరాలను లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నదన్నారు. గృహజ్యోతికి ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు ఇస్తున్నామని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకోని వారు నూతన ప్రజాపాలన దరఖాస్తులను సైతం కేంద్రాల్లో సమర్పించాలని సూచించారు. ఆధార్, రేషన్‌కార్డు, గ్యాస్ కనెక్షన్, విద్యుత్ నంబర్‌తో సేవా కేంద్రాలకు వచ్చి తమ అర్హతలను పరిశీలించుకుని, వివరాలు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో పురుషోత్తం, డీపీవో హరిప్రసాద్, డిప్యూటీ సీఈవో నర్మద, మహబూబాబాద్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు రవీందర్, నరేశ్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఎంఫిల్‌లో ఆదివాసీ గిరిజన విద్యార్థి ప్రతిభ

గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా ఎంఫిల్ పట్టా అందుకుంటున్న గౌరయ్య

గంగారం, మార్చి 5: చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించాడు ఓ గిరిజన విద్యార్థి. ఎంఫిల్ పూర్తి చేసి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. గంగారం మండలం మడగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన విద్యార్థి ఈసం గౌరయ్య పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 'కోయ గిరిజనుల పండుగల పరిశీలన' అనే సిద్ధాంత గ్రంథాన్ని పూర్తి చేశాడు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన 16వ స్నాతకోత్సవంలో ప్రొఫెసర్ భట్టు రమేశ్ పర్యవేక్షణలో ఎంఫిల్ సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళి సై చేతుల మీదుగా ఎంఫిల్ డిగ్రి పట్టా అందుకున్నాడు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక దిగుబడి

డోర్నకల్, మార్చి 5: ఆయిల్‌పామ్ తోటల సాగుతో అధిక దిగుబడి పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న అన్నారు. మంగళవారం ఆయన ముల్కలపల్లి గ్రామంలో ఆయిల్‌పామ్, బంతి పూలు, కూరగాయల పంటలను రైతులతో కలిసి పరిశీలించి మాట్లా డారు. వేసవికాలంలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. డ్రిప్ ద్వారా పంటలకు నీళ్లు అందించాలన్నా రు. వేడిగాలి ఆయిల్‌పామ్ తోటలను కాపాడుకోవడానికి తోట చుట్టూ జనుము పంట వేసుకోవాలని సూచించారు. అంతర పంటలుగా కూరగాయలు వేసుకోవాలన్నారు.

విద్యుత్ సిబ్బంది సేవలు గొప్పవి : ట్రాన్స్‌కో డీఈఈ

పెద్దవంగర, మార్చి 5 : క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది అందించే సేవలు ఎంతో గొప్పవని ట్రాన్స్‌కో డీఈఈ మధుసూదన్ అన్నారు. మంగళవారం వడ్డెకొత్తపల్లి గ్రామంలో సబ్ స్టేషన్‌లో జాతీయ లైన్‌మెన్ దినోత్సవాన్ని ట్రాన్స్‌కో ఏఈ రమేశ్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. లైన్‌మెన్ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ సేవలను అందించడం గొప్ప విషయమన్నారు. అనంతరం విద్యుత్‌శాఖ సిబ్బందిని సన్మానించారు. ఏడీఈ లైన్ ఇన్‌స్పెక్టర్ వీరసోములు, సిబ్బంది యాకయ్య, బోజ్యాలు, పవన్‌కల్యాణ్, రవికుమార్, రాజశేఖర్, వెంకన్న, వీరన్న, పుల్లయ్య పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, తొర్రూరు కాపురస్తులగు శ్రీ అల్లం చిన్నకొటయ్య, తండ్రి : పెద్ద సోములు, నివాసం: తొర్రూరు, మండలం: తొర్రూరు, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 2633/2012, తేది: 07-04-2012 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, తొర్రూరు మున్సిపల్ పరిధిలోని సర్వే నెం. 522/A మింజుంలేలో ఖాళీస్థల విస్తీర్ణం: 120 చ.గ.లు సమము 100.33 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: 15 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు, పడమర: చాపల బాపురెడ్డి స్థలం, ఉత్తరం: అల్లం లక్ష్మయ్య స్థలం, దక్షిణం: మంగళపెల్లి రామకృష్ణ స్థలం.

తేది. 05-03-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

డీపీఆర్వోగా బాధ్యతల స్వీకరణ

మహబూబాబాద్, మార్చి 5: మహబూబాబాద్ నూతన డీపీఆర్వోగా పసునూరి రాజేంద్రప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్ ఎం డేవిడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

కలెక్టర్‌కు మొక్క అందిస్తున్న డీపీఆర్వో రాజేంద్రప్రసాద్

చెన్నై డీఆర్‌డీవో శాస్త్రవేత్తగా భరత్‌కుమార్

భరత్‌కుమార్‌ను అభినందిస్తున్న న్యాయవాదులు

మహబూబాబాద్ రూరల్, మార్చి 5 : మహబూబాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది పుల్లూరు కిష్టయ్య, భాగ్యలక్ష్మి దంపతుల కొడుకు భరత్ కుమార్ చెన్నై డీఆర్‌డీవో శాస్త్రవేత్త (గ్రూప్ ఏ గెజిటెడ్ ఆఫీసర్)గా ఎంపికయ్యారు. చిన్నతనం నుంచే పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. ప్రాథమిక విద్యను పట్టణంలోని గాదె రుక్మారెడ్డి స్కూల్, ఇంటర్ ఖమ్మంలో, హైదరాబాద్‌లోని సీబీఐటీలో ఇంజినీరింగ్ చదివాడు. శాస్త్రవేత్త కావాలన్న తన ఆకాంక్షను నెరవేర్చుకున్నాడు. చెన్నై డీఆర్‌డీవో శాస్త్రవేత్తగా ఎంపికై యువతకు ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా న్యాయవాదులు తుంపిళ్ల శ్రీనివాస్, పాషా, దర్శనం రామకృష్ణ భరత్‌కుమార్‌ను అభినందించారు.

బార్ షాపుల్లో తనిఖీలు

మరిపెడ, మార్చి 5: నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులకు మద్యం విక్రయించడంతోపాటు నిర్ణీత సమయానికంటే ముందే బార్ తెరుస్తున్నారనే ఆరోపణలతో మంగళవారం ఎక్సైజ్ డీటీఎఫ్ అధికారి నీరజ నేతృత్వంలో సిబ్బంది మరిపెడ పట్టణంలో పలు బార్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. విక్రయాల రికార్డులను పరిశీలించారు. నిబంధనల ప్రకారం బార్లు ఉదయం 10 నుంచి రాత్రి 12గంటల వరకే నడిపించాలి. కానీ పట్టణంలో ఉదయం 8 గంటలకే బార్లు తెరిచి అర్ధరాత్రి ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

'ఆధార్'తో ఉపాధి తగ్గించొద్దు

మహబూబాబాద్, మార్చి 5 : ఆధార్ లింకు సిస్టం వంటి పద్ధతులతో పేదలకు ఉపాధి దక్కకుండా చేస్తున్న బీజేపీని గద్దె దించాలని వ్యకాస నాయకుడు కుర్ర మహేశ్ అన్నారు. మంగళవారం ఆయన వేమునూరు గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతన ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఎండీ యాకూబ్, ఆనంద్, లక్ష్మి, కవిత, వీరన్న పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

గార్ల, మార్చి 5: విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని డీఈ విజయ్ సిబ్బందిని కోరారు. నేషనల్ లైన్‌మెన్ డేను పురస్కరించుకొని ఏఈ మహేంద్రబాబు ఆధ్వర్యంలో గార్ల సెక్షన్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిబ్బంది తిరుపతిరెడ్డి, రవి, సమద్, సతీశ్‌ను ఘనంగా సన్మానించారు.

లైన్‌మెన్‌కు ఘన సన్మానం

కురవి: మండల కేంద్రంలోని విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో లైన్‌మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సెక్షన్ పరిధిలోని లైన్‌మెన్లను సన్మానించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఈ విజయ్‌కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శారద, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో ఉద్యమించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 29 : దేశంలో బాలికల విద్యకు బాటలు వేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ఉద్యమించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత అన్నారు. మార్చి 10న టీపీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించే సావిత్రీబాయి పూలే విగ్రహావిష్కరణ– మహిళా సదస్సు కరపత్రాలను ఆమె మంగళవారం బాలికల ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు ఉపాధ్యాయ లోకం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీ రమేశ్, ఉపేందర్, గిరిజ, యాకయ్య, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తాం

మరిపెడలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మరిపెడ, మార్చి 5 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా పని చేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 13న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి భద్రాచలంలో ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, నాయకులు యుగంధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర ఆలయంలో మాజీ మంత్రి పూజలు


పూజలు చేస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, మార్చి 5 : చిన్నవంగర గ్రామంలో ఎన్ఆర్ఐ, బీఆర్ఎస్ నాయకుడు పాకనాటి సునీల్‌కుమార్‌రెడ్డి ఆర్థిక సహకారంతో నిర్మించిన కంఠమహేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించగా, మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. కంఠమహేశ్వరుడి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు రామచంద్రయ్యశర్మ, సోమేశ్వర్‌రావు, సోమారెడ్డి, సుధీర్‌కుమార్, శ్రీనివాస్, మల్లికార్జునాచారి పాల్గొన్నారు.

స్నేహితుడి కుమార్తెలకు ఆర్థిక సాయం

కేసముద్రం, మార్చి 5: మండలంలోని కల్వల గ్రామానికి చెందిన ముప్ప ఉమేశ్–అనూష దంపతులకు నిత్యశ్రీ, మన్విత ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఉమేశ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతడి చిన్ననాటి స్నేహితులు గ్రామం, హైదరాబాద్‌లో విరాళాలు సేకరించారు. దాతల సహకారంతో రూ.3.18లక్షలు పోగు చేసి, రూ.3 లక్షలు ఉమేశ్ కుమార్తెలు నిత్యశ్రీ, మన్విత పేరుపై ఫిక్సడ్ డిపాజిట్ చేశారు. రూ.18వేల విలువైన నిత్యావసర సరుకులు మంగళవారం జీపీ కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేసిన బొగ్గుల రాజేశ్, ఏదునూరి మహేందర్, పొడేటి దినేశ్, మార్గం విష్ణు, గండి సాయిచంద్, బొగ్గుల శ్రీధర్, శివకుమార్‌ను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, వెంకన్న, పిచ్చయ్య, నాగయ్య, గోపి, రవీందర్‌గౌడ్, శ్రీనివాస్, భద్రాద్రి, కార్యదర్శి అరుణ్‌జ్యోతి పాల్గొన్నారు.

బాండ్లు, నిత్యావసరాలు అందిస్తున్న స్నేహితులు

కుట్టు శిక్షణతో ఆర్థిక పరిపుష్టి

తొర్రూరు, మార్చి 5: కుట్టు శిక్షణతో మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని బాల వికాస తొర్రూరు సెంటర్ మేనేజర్ వై రమ, దంతాలపల్లి సెంటర్ మేనేజర్ కే సుకన్య అన్నారు. డివిజన్ కేంద్రంలోని బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో అడ్వాన్స్ టైలరింగ్ సెంటర్‌ను మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. 14 మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పున రూ.4.5లక్షలతో మిషన్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకురాలు ఎండీ షాహినా, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నిత్య ప్రదర్శనతో శ్రీనలంద విద్యార్థుల ప్రతిభ

తొర్రూరు, మార్చి 5: నిత్య ప్రదర్శనతో శ్రీ నలంద విద్యార్థులు ప్రతిభ చూపినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ అన్నారు. భద్రాద్రి దివ్యక్షేత్రంలో నిర్వహించిన తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నృత్య కార్యక్రమంలో శ్రీనలంద పాఠశాల విద్యార్థులు పాల్గొని బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించినట్లు తెలిపారు. చదువుతో పాటు నృత్య, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగా పాల్గొని మరిన్ని అవార్డులను సాధించాలని విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ రాజేందర్, ఏజీఎం రాంకీ, మహేశ్, శ్రీహరి, డీ యాకన్న, అశిని, పుష్ప, శ్వేతారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

చిన్నగూడూరు, మార్చి 5: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో అసిస్టెంట్ కుక్‌గా పనిచేస్తున్న పసనాది స్వప్న ఇటీవల వంట చేస్తుండగా కుక్కర్ పేలి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం ఆమెను సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు పరామర్శించారు. రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. జీసీడీవో విజయకుమారి, ఎస్‌వో లలిత, సంఘం బాధ్యులు వీరన్న, మధు, సతీశ్, రమేశ్ ఉన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

తొర్రూరు, మార్చి 5 : ఒత్తిడికి లోను కాకుండా పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్, హరిపిరాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బీ వెంకటేశ్వర్‌రావు అన్నారు. తొర్రూరు డివిజన్ గోపా అధ్యక్షుడు, వికాస్ స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేశ్‌గౌడ్ ఆర్థిక సహకారంతో మండలంలోని హరిపిరాల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేసి మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి గ్రేడ్‌తో ఉత్తీర్ణులు కావాలన్నారు. కార్యక్రమంలో గోపా మండల అధ్యక్షుడు రాయిపెల్లి యాకయ్య, గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్‌గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి కుమార్‌గౌడ్, కర్కాల ప్రధానోపాధ్యాయుడు పులి ముత్తిలింగంగౌడ్, ఉపాధ్యాయులు మిట్టకోల రవి, సుధాకరాచారి, రవి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్, శంకర్, చంద్రప్రకాశ్, సతీశ్, విజయలక్ష్మి, రవి పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు

కేసముద్రం, మార్చి 5: చదువుకు పేదరికం అడ్డుకాదని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ అన్నారు. మండలంలోని ఇంటికన్నె, కాట్రపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష కిట్లను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో జల్లె ఏకాంబ్రం, బండారు వేణు, తండా శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోటీలో నిలబడేలా విద్యార్థులు నైపుణ్యాలు సాధించాలి

నెల్లికుదురు, మార్చి 5 : ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొనేలా విద్యార్థులు నైపుణ్యాలను సాధించాలని తహసీల్దార్ కే రాజు సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం 'అటల్ టీం కరింగ్ లాడ్ ఫెస్ట్–2024'ను నిర్వహించారు. ఈ సందర్భంగా 6, 7, 8, 9వ తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన గ్యాస్ లీకేజీ పరికరం, అపరిచితులు ఇంట్లోకి ప్రవేశించకుండా గుర్తించే పరికరం, దూరాలు, కోణాలను గుర్తించే పరికరం తదితర ప్రాజెక్టులను తహసీల్దార్ నర్సింహులపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆనందబాబు, నెల్లికుదురు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌తో కలిసి తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా విజ్ఞానాన్ని పెంపొందించుకొని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం ప్రాజెక్టులను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందిస్తున్న తహసీల్దార్ రాజు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178. NTW-00

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-311802-All

CHANGE OF NAME

★I, DODDA LAXMI, W/o. Immadi Srinivas, R/o. 3-5, Gandhi Street, Chandrugonda, Warangal Dist., TS. Changed My Name as IMMADI SARITHA, W/o. Immadi Srinivas. NT-328074

★I, IMMADI SRINIVASULU, S/o. Immadi Ramaiah, R/o. 3-5, Gandhi Street, Chandrugonda, Warangal Dist., TS. Changed My Name as IMMADI SRINIVAS, S/o. Immadi Ramaiah. NT-328074

★I, CHANDA RAVI SHANKER, S/o. Chanda Venkat Rao, R/o. 1-5-71, Station Road, Mahabubabad Town & Dist., TS. Changed My Name as CHANDA RAVI SHANKAR, S/o. Chanda Venkat Rao. NT-328074

★I, POLPJU RAJ KUMAR CHARY, S/o. Krishnamachary, R/o. 2-1-47/C, Bhavani Nagar, Mahabubabad Town & Dist., TS. Changed My Name as POLOJU RAJ KUMAR CHARY, S/o. Poloju Krishnamachary. NT-328074

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565